క్లుప్తంగా

జూలై 5 నుంచి శీతల గంగమ్మ జాతర

సిద్దవటం : పార్వతీపురం గ్రామంలో వెలసిన శీతల గంగమ్మ జాతరను జూలై 5వ తేదీ నుంచి జరుగునని దేవస్థానం కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ అమ్మవారి జాతర సందర్భంగా జూలై 5వ తేదీన అమ్మవారికి పాలాభిషేకం, అలంకరణ, పొంగళ్లు, శక్తి పూజ వంటి కార్యక్రాలు జరుగున్నారు. రాత్రి అమ్మవారి కథ, అమ్మవారి ప్రతిమ ఊరేగింపుగా బయలుదేరి గుడికి చేరుతుందన్నారు. 6న అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు. సాయంత్ర అమ్మవారి ఊరేగింపు ఉంటుందన్నారు. అనంతరం అమ్మవారి ప్రతిమను నిమజ్జనం చేస్తామని వారు తెలియజేశారు.

కేంద్ర మంత్రిని కలిసిన రాజంపేట జర్నలిస్టులు


కేంద్ర మంత్రికి సమస్యను తెలుపుతున్న జర్నలిస్టులు

రాజంపేట : కేంద్ర మంత్రి దేవుసిన్హ్ చౌహాన్‌ను పార్లమెంటరీ నియోజకవర్గ కేంద్రమైన రాజంపేట జర్నలిసులు తిరుపతిలో ఆదివారం కలిశారు. అన్నమయ్య ప్రెస్‌క్లబ్ నేతృత్వంలో మంత్రికి రైల్వేపాస్‌లను పునరుద్ధరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఇందులో జర్నలిస్టులు గుండ్రాతి విజయ్‌కుమార్, గాడి అశోక్‌కుమార్‌రెడ్డి, కూరాకు శ్రీనివాసులు, పాలెంపల్లె కార్తిక్, బండాత్మకూరు సుదర్శన్ శర్మ, బీదం వెంకటసుబ్బారావులు ఉన్నారు. వారు ఈ సందర్భంగా మంత్రితో మాట్లాడుతూ కోవిడ్ ముందు రైలులో జర్నలిస్టు పాసు సౌకర్యం ఉండేదన్నారు. ప్రస్తుతం ఆ సదుపాయం లేదని దాని పునరుద్ధరణకు రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

రాజంపేట రూరల్ : మానవత స్వచ్ఛంద సంస్థ మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం స్థానిక సరస్వతీ విద్యామందిరం పాఠశాలలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎస్.అబ్దుల్లా, కార్యదర్శిగా కలికిరి సురేష్, కోశాధికారిగా మంచికంటి రవి, సభ్యులుగా యూపీ.రాయుడు, బొట్టా రామచంద్రయ్య, రేవూరి వెంకటేష్, నాగరాజు, వి.వెంకటసుబ్బయ్య, కె.సూర్యనారాయణ, నీలి రవీంద్రబాబు, మహిళా విభాగం సభ్యురాలిగా రేఖలను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కమిటీచే నంద కిషోర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రాటాల గోపి, రామాంజనేయ రెడ్డిలు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో సంస్థ జిల్లా ప్రతినిధులు వీరారెడ్డి, వెంకటసుబ్బయ్య, తుంగా రమణారెడ్డి, వెంకటరమణ, పీసీఎస్.మూర్తి, పోకల ప్రభాకర్, శ్రీనివాసులునాయుడు పాల్గొన్నారు.

విధిగా మెనూ పాటించాలి

రాజంపేట టౌన్ : వసతిగృహ అధికారులు విద్యార్థులకు విధిగా మెనూ మేరకు ఆహార పదార్థాలు పెట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ (ఏఎస్‌డబ్ల్యూఓ) ప్రేమ్‌సాగర్ తెలిపారు. స్థానిక ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్‌లో ఆదివారం ఆయన ఆహార పదార్థాలను పరిశీలించారు. అనంతరం ప్రేమ్‌సాగర్ విలేకరులతో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాస్టల్ విద్యార్థులకు పౌష్టిక ఆహార పదార్థాలను రుచికరంగా అందించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడంతో అధికారులు కొత్త మెనూను రూపొందించారన్నారు. అందువల్ల వసతి గృహ అధికారులు విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల విషయంలో రాజీ పడకూడదన్నారు. విద్యార్థులను రాత్రి వేళల్లో, వేకువ జామున చదివించే బాధ్యతను కూడా వసతిగృహ అధికారులు తీసుకోవాలన్నారు. వసతిగృహ అధికారి రాజశేఖర్‌రాజు పాల్గొన్నారు.

32 మందికి కంటి ఆపరేషన్లు

రాయచోటి అర్బన్ : స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం 32 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. కంటి ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కంటి వైద్య శిబిరంలో 80మందికి కంటి వైద్య పరీక్షలు జరిపారు. వీరిలో 32 మందికి కంటి ఆపరేషన్లు చేశారు. గతవారం ఆపరేషన్‌లు చేయించుకున్న 40మంది రోగులకు ఉచితంగా కంటి అద్దాలు, మందులను పంపిణీ చేశారు. రోగులు, సహాయకులకు సత్యసాయి సేవా సమితి సభ్యులు పండ్లు,బ్రెడ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంటి ఆసుపత్రి చైర్మన్ స్వరూప్‌గుప్తా, చెన్నూరు అన్వర్‌బాషా, కంటివైద్యులు సురేష్ బాబు, మహాలక్ష్మి, భార్గవి, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ రాజగోపాల్‌రెడ్డి, పద్మావతి, సంతోషి, ఉషాకుమారి పాల్గొన్నారు.

కార్పెంటర్ల సమస్యల పరిష్కారానికి కృషి

రాయచోటి టౌన్ : కార్పెంటర్ల సమస్యల పరిష్కానికి తమవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం అన్నమయ్య జిల్లా కేంద్రంలోని అమీర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్పెంటర్ అసోషియేషన్ వారు నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పెంటర్లకు కార్మిక శాఖ నుంచి అందాల్సిన సాయాన్ని అందించేందుకు అధికారులతో మాట్లాడతానన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జిలానీ బాషా, ఏపీఐఐసీ డైరెక్టర్ రాయవరం శ్రీనివాసుల రెడ్డి, మదనపల్లె పరిశీలకుడు హబీబుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం పదిలం.. పాలన సుస్థిరం

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి


పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి : దేశంలోనే జగనన్న పాలన జనరంజకంగా, ఆదర్శంగా సాగుతోందని వైఎస్సార్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయచోటి మండలం శిబ్యాల గ్రామంలో రెండోరోజు గడప గడపకు మన ప్రభుత్వంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని నారవపల్లె, బలిజపల్లె, సిద్ధారెడ్డిగారిపల్లె, దళితవాడ, కొత్తపల్లె, అనుమపల్లె, గువ్వల దళితవాడ, పెద్దిరెడ్డిగారిపల్లె, పోల్‌రెడ్డిగారిపల్లె, కొత్తవడ్డిపల్లె గ్రామాలలో గడప గడపకు శ్రీకాంత్ రెడ్డి పర్యటించారు. ఇంటింటా ప్రజలతో మమేకమయ్యారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. ప్రజా సమస్యలపై ఆరా తీసి వాటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించారు.

రోళ్లమడుగు నీటి పథకం ద్వారా రక్షిత మంచి నీటిని అందిస్తామని గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఎస్‌హెచ్‌సీ గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు జయమ్మ ఆధ్వర్యంలో ఆత్మీయ స్వాగతం పలికి కేక్ కట్ చేయించారు. ప్రాథమిక పాఠశాలలో నాడు–నేడు క్రింద జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

వరంలా కాపునేస్తం..

కాపునేస్తం వరంలా మారిందని బలిజ కుటుంబాల మహిళలు ఇంటింటా ఆనందం వ్యక్తం చేశారు. 45 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల మధ్యగల బలిజమహిళలకు ఏటా రూ.15 వేలు ఆర్థిక సహాయం అందుతుండటం తమ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోందని, సీఎం జగనన్న మేలు మరువలేమంటూ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఎదుట సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సిద్దారెడ్డిగారిపల్లె దళితవాడలో పర్యటించిన శ్రీకాంత్‌రెడ్డి రూ. 1.90 లక్షలు జేజీఎం నిధులతో తాగునీటి సౌకర్యాలను కల్పిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. సుమారు 25 రోజులలో 5 వేల లీటర్ల సింటెక్స్ ట్యాంక్‌ను ఏర్పాటు చేయించి తాగు నీటి సమస్యను తీరుస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పోల్‌రెడ్డిగారిపల్లెలలో గడప గడపకు వెళ్లిన ఆయన స్థానికుల ద్వారా సమస్యలపై ఆరా తీశారు.

బీసీలకు పెద్దపీట..

జగన్ పాలనలో బీసీలకు పెద్దపీట వేశారని, బీసీలంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదు బ్యాక్ బోన్ అని సీఎం జగన్ నిరూపించారంటూ వడ్డెరలు ఎమ్మెల్యే ఎదుట ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల ఇద్దరి వడ్డెరలను ఎమ్మెల్సీలను చేసిన ఘనత జగన్‌కు దక్కుతుందంటూ వడ్డెరలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోలు సుబ్బారెడ్డి, జడ్పీటీసీ వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, మండల బీసీ నేత పల్లవు రమేష్, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, మదనపల్లె పార్టీ పరిశీలకులు హబీబుల్లా ఖాన్, సర్పంచ్ బండి నాగమణి, ఎంపీటీసీ బోరెడ్డి నాగసుబ్బమ్మ, నారాయణరెడ్డి, ఎంపీడీఓ మల్ రెడ్డి, తహసీల్దార్ ప్రేమ్ కుమార్, వెంకటరామిరెడ్డి, రఘునాథరెడ్డి, బీసీసెల్ విజయ్ భాస్కర్, సీఎల్ నరసింహులు, నాగేశ్వరరావు, శంకరయ్య, మాజీ సర్పంచ్ హరి, శ్యామత్, నాగరాజు, రాచయ్య, రాజేశ్వర, సాయి రామ్, హరినాథ్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, అమరనాథరెడ్డి, యర్రపురెడ్డి, సహదేవరెడ్డి, రెడ్డయ్య, శివ, పోల్‌రెడ్డి, సహదేవ రెడ్డి, దివాన్, తిరుపాల్ నాయుడు, వెంకట్రామిరెడ్డి, వెంకటస్వామి, మస్తాన్, రామ్మోహన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయండి

రాయచోటి : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని నూతన ఎంఈఓ–2లకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. ఆదివారం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని రాయచోటి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంఈఓలు గౌరవసూచకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి మండలానికి ఇద్దరు ఎంఈఓలు ఉండాలని, కొత్తగా ఎంఈఓ – 2 పోస్టును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందన్నారు. అడ్మినిస్ట్రేషన్, మానిటరింగ్ చేయడం ఇద్దరు ఎంఈఓలకు సులువుగా ఉంటుందన్నారు. తద్వారా పనిభారం తగ్గడంతో ప్రశాంతంగా పాఠశాలలను పర్యవేక్షించి విద్యా ప్రమాణాలు మెరుగుపరచవచ్చన్నారు.

జీతాల సమస్యను పరిష్కరించండి


మాట్లాడుతున్న యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్

రాయచోటి అర్బన్ : బదిలీలు, ప్రమోషన్‌ల వలన క్యాడర్‌లో వచ్చిన మార్పులను అప్‌డేట్ చేసి సదరు ఉపాధ్యాయుల జీతాల చెల్లింపునకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.హరిప్రసాద్, షేక్‌జాబీర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 138 కంటే తక్కువ మంది విద్యార్థులు ఉన్న ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టు లేకపోవడం వలన అక్కడ పనిచేస్తున్న సిబ్బంది, ఉద్యోగుల జీత భత్యాలు బిల్లులు ఎవరు చేయాలో? అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. 138మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులున్న యూపీ పాఠశాలలు జెడ్పీ హైస్కూళ్లుగా అప్‌గ్రేడ్ అయ్యి హెచ్‌ఎంలు ఉన్నప్పటికీ డీడీఓ కోడ్ లేనందున జీతాల సమస్యలు తలెత్తాయన్నారు. ప్లస్‌టు పాఠశాలల్లో పీజీటీ ఉపాధ్యాయుల జీతభత్యాలు పాత పాఠశాలల్లో చెల్లిస్తారా? లేక కొత్త పాఠశాలల్లో చెల్లిస్తారా? తెలియని అయోమయంలో ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. మున్సిపల్ పాఠశాలలకు సంబంధించి అర్బన్ ఎంఈఓ పోస్టులను మున్సిపల్ ఉపాధ్యాయులతోనే భర్తీచేయాలన్నారు. మున్సిపల్ పాఠశాలల విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేసి భర్తీ చేయాలంటూ వారు ప్రభుత్వాన్ని కోరారు.

ఎస్టీ హోదా కల్పించేవరకు పోరాటం

రాయచోటి అర్బన్ : వడ్డెరలకు రాజ్యాధికార సాధనతోపాటు ఎస్టీ హోదా కల్పించేదాక పోరాటం చేయడమే తమ సంఘం ధ్యేయమని అన్నమయ్య జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు చల్లా జయాకర్ అన్నారు. ఆదివారం పట్టణంలో జరిగిన వడ్డెర ఆత్మీయ సమావేశంలో అయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాధికారంతో సాధించలేనిదంటూ ఏది లేదని వడ్డెరలు తెలుసుకోవాలన్నారు. ఇప్పటికే రాయచోటి, పీలేరు, తంబళ్ళపల్లె నియోజకవర్గాల్లో ఓట్ల పరంగా రాజకీయాలను శాసించే స్థాయిలో ఉన్నామన్నారు. వడ్డెరలు చైతన్యవంతులు కాలేకపోతున్నందున ఓట్ల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధులుగా ఎంపిక కాలేక, రాజకీయాలను శాసించే స్థాయికి ఎదగలేక పోతున్నారన్నారు. వడ్డెరలు ఇప్పటికైనా రాజకీయంగా చైతన్యవంతులై తమ కులం అభ్యర్థులను పోటీకి నిలిపి గెలిపించుకోవడం ద్వారా తమ సత్తాను చాటాలంటూ ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వడ్డెర మేధావుల ఫోరం జిల్లా కన్వీనర్ జీవానందం, వడ్డెర సంక్షేమ సంఘం నేతలు టి.రామాంజులు, రేపన రామాంజులు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శివ ప్రసాద్, రాంప్రసాద్, దేరంగుల వెంకటేశు, చల్లా రెడ్డెయ్య, బత్తల వెంకటరమణ, పసుపులేటి ప్రభాకర్, డి.వెంకటేష్ పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన


వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న రూపానందరెడ్డి

పెనగలూరు : ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. నియోజకవర్గం నలుమూలల నుంచి రోగులు పెద్ద సంఖ్యలో వచ్చారు. రోగులకు తిరుపతి శ్రీ వేంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి వైద్యులచే కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ వైద్యశిబిరంలో 2,187 మందికి వైద్యపరీక్షలు చేయగా అందులో 242 మందికి శస్త్ర చికిత్సలు అవసరం అయ్యాయని, వారిని దశల వారీగా తిరుపతి అరవింద కంటి వైద్యశాలలో ఆపరేషన్‌లు చేయించి తిరిగి వారి ఇంటి వద్దకు చేరుస్తామన్నారు. అలాగే 744 మందికి కంటి అద్దాలు అవసరమున్న వారికి వెంటనే అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ముక్కా సాయివికాస్‌రెడ్డి, సర్పంచ్ డి.చిన్నవెంగల్‌రెడ్డి, గణపతిరెడ్డి రంగారెడ్డి, వైఎస్ఆర్ సీపీ కన్వీనర్ చక్రపాణి, పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఈ.శంకర్‌రెడ్డి, గుడ్ల వీరనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ తమ్మెద తిరుపాల్, రాష్ట్ర ఎస్టీయూ నాయకులు ఆదినారాయణరెడ్డి,ఓజీ శ్రీనివాసులరెడ్డి, విజయ్ కుమార్‌రెడ్డి, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, ఎల్‌వీ మోహన్‌రెడ్డి, తల్లెం భరత్ కుమార్‌రెడ్డి, సర్పంచ్ మహేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

అర్హుల తలుపు తట్టేందుకే 'జగనన్న సురక్ష'


కార్యక్రమం గురించి వివరిస్తున్న ఎంపీటీసీ మల్లి, అధికారులు

రైల్వేకోడూరు : అర్హత ఉండి ఇంకా ఎక్కడైనా ప్రభుత్వ సేవలు, పథకాలు అందకుండా ఉండేవారిని గుర్తించి వారి తలుపు తట్టి వాటిని అందించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశామని ఎంపీటీసీ బండారు మల్లికార్జున తెలిపారు. ఆదివారం మండలంలోని అనంతరాజుపేట పంచాయతీలోని తూర్పుపల్లి ఎస్టీ కాలనీలో ఈఓపీఆర్డీ నాగార్జున, డీటీఓ నాగభూషణంతో కలిసి జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు సేవలందిస్తోందన్నారు. ఆదాయం, కులం, పుట్టిన, డెత్ సర్టిఫికెట్లు కొత్త రేషన్‌కార్డులు, సిసిఆర్‌సి కార్డులు, ఆధార్‌కు బ్యాంకు లింకేజీ, ఆధార్‌కార్డులో మార్పులు ఇవన్నీ కూడా ఈ కార్యక్రమం కింద చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్‌ఓ తులసి, సెక్రటరీ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

జనజాగృతి సభను విజయవంతం చేయండి

రాయచోటి అర్బన్ : ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూలై 7వ తేదీ నిర్వహింప తలపెట్టిన చలో విజయవాడ మాదిగల జనజాగృతి సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కో – కన్వీనర్ అశోక్‌కుమార్ పిలుపునిచ్చారు. ఎంఆర్‌పియస్ రాష్ట్ర కో– కన్వీనర్ ఎస్.రామాంజనేయులు ఆదేశాల మేరకు అశోక్‌కుమార్ ఆదివారం చెన్నముక్క పల్లె గ్రామం పూలతోట దళితవాడలో జన జాగృతి సభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణలో పాలకులు జాప్యం చేస్తున్నారన్నారు. వర్గీకరణకు చట్టబద్ధత తీసుకురావాలన్న డిమాండ్‌తో జూలై 7న విజయవాడలో దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసిరిపాటి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జరుపతలపెట్టిన సభకు జిల్లా నుండి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు

లక్కిరెడ్డిపల్లి : మండలంలో గంగమ్మ జాతర సందర్భంగా కడప రోడ్డు మార్గంలో ఆదివారం ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంలో వెళ్తూ అదుపు తప్పి కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108కి సమాచారం అందించి రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రేపు దళవాయపల్లెలో గడప గడపకు కార్యక్రమం

రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని పుల్లంపేట మండలంలోని దళవాయపల్లె సచివాలయ పరిధిలో మంగళవారం ఉదయం 7 గంటలకు జరిగే గడప గడపకు మన ప్రభుత్వంలో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పాల్గొంటారని ఆదివారం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి తెలిపారు.

జయప్రదం చేయండి

రాయచోటి అర్బన్ : గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న వార్డు హెల్త్ సెక్రటరీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27న డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయం ఎదుట నిర్వహింప తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సాంబశివ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

27న క్రీడాకారుల ఎంపిక

సిద్దవటం : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 27న ఉదయం 10 గంటలకు ఆత్యాపత్య క్రీడాకారుల ఎంపిక చేయనున్నట్లుని జిల్లా కార్యదర్శి వై. సుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ 1వ తేదీ జనవరి 2009 తరువాత పుట్టిన వారు అర్హులన్నారు. అండర్ 14 విభాగం బాలబాలికలు ఒరిజనల్ ఆధార్ కార్డులు తీసుకొని రావాలన్నారు. బాలురునకు ఎత్తు, బరువు, వయస్సు కలిపి 240 పాయింట్లు ఉండాలని, బాలికలకు 230 పాయింట్లు ఉండాలన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జూలై నెల 1,2 తేదీలలో రాజమండ్రి దగ్గర తునిలో జరిగే క్రీడా పోటీల్లో పాల్గొంటారన్నారు. పూర్తి వివరాలకు 9398635927 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన అన్నారు.

ఘనంగా ఏఐఎస్‌బీ ఆవిర్భావ దినోత్సవం

రాయచోటి అర్బన్ : రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్‌బీ అవిశ్రాంత పోరాటం సల్పుతోందని అఖిలభారత విద్యార్థి బ్లాక్ జిల్లా అధ్యక్షుడు కాలేషా అన్నారు. ఆదివారం ఏఐఎస్‌బీ కార్యాలయంలో ఆ సంఘం 73వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం విద్యను ప్రైవేటీకరణ, కాషాయికరణ దిశగా తీసుకెళ్లేందుకు శాయశక్తులా కృషి చేస్తోందన్నా. కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రోత్సహిస్తోందన్నారు. ఏఐఎస్‌బీ నేతలు సమీర్, క్రిష్టారెడ్డి, అజంతుల్లా, హరి పాల్గొన్నారు.

ఘనంగా కట్టాపుట్టాలమ్మ జాతర


పోలేరమ్మను దర్శించుకుంటున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఓబులవారిపల్లె : మంగంపేట గ్రామంలో కొలువైన కట్టాపుట్టాలమ్మ జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆలయానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పొంగుబాలు సమర్పించారు. ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు సాయికిషోర్‌రెడ్డిని ఆలయ మర్యాదలతో స్వాగతించి శాలువాతో సత్కరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు తల్లెం భరత్‌కుమార్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

పోలేరమ్మ జాతర

మండలంలోని అప్పగుంటపల్లి గ్రామంలో పోలేరమ్మ జాతరను ఆదివారం వైభవంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఏపీటీడీసీ డైరెక్టర్ సాయికిషోర్ రెడ్డి, సర్పంచ్ జరుగునారాయణ రెడ్డి, బీసీ నాయకులు కె శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకులు నరసారెడ్డి, రమణారెడ్డి, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే


పూజలు నిర్వహిస్తున్న గడికోట మోహన్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లె : అనంతపురం గంగమ్మను ఆదివారం మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు జరిపారు. ఆయన వెంట రామాపురం మండలం గంగనేరు రాచపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు. ఆలయ ప్రత్యేక అధికారి రవీందర్ రాజు, గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, ఆలయ పూజారులు చంద్ర, రెడ్డి శేఖర్‌లు ఘన స్వాగతం పలికారు. పూజలు జరిపి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో రామాపురం ఏపీఓ సురేంద్రనాథ్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, సర్పంచ్ వెంకట్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, చిన్నపరెడ్డి, పోస్ట్ రాజు, శంకర్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లగంగమ్మ సన్నిధిలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్


ప్రత్యేక పూజలు చేస్తున్న దేవనాథరెడ్డి

చిన్నమండెం : దేవరరాయి నల్లగంగమ్మను ఆదివారం జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి దర్శించుకుని ప్రత్యేకపూజలు జరిపారు. ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందించి దుశ్శాలువాతో సత్కరించారు. మల్లూరు కొత్తపల్లె ఎంపీటీసీ శ్యామ్ ఇచ్చిన విందుకు ఆయన హాజరయ్యారు. ఆయనతో పాటు మాజీ ఎంపీపీ పోలు సుబ్బారెడ్డి, ఎంపీపీ భర్త రమే ష్, చిన్నమండెం సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ లక్ష్మీరెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చుక్కా అంజనప్ప, చిన్నమండెం మండల ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు, వాసుదేవరెడ్డి, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

పండుగను ప్రశాంతంగా జరుపుకోండి


మాట్లాడుతున్న డీఎస్పీ మహబూబ్‌బాషా

సంబేపల్లె : త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకునే బక్రీద్ పండుగను ఇతరులకు ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని రాయచోటి డీఎస్పీ హెచ్‌ఎండీ మహబూబ్‌బాషా పేర్కొన్నారు. ఆదివారం సంబేపల్లె పోలీస్‌స్టేషన్‌లో మండల వ్యాప్తంగా ఉన్న మైనార్టీ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వమతాలకు నిలయమైన మనదేశంలో అన్ని మతాల సాంప్రదాయలు, ఆచారాలను గౌరవిస్తూ స్నేహభావంతో మెలగాలని సూచించారు. బక్రీద్ పండుగ రోజున ఖుర్బాని పేరుతో ఆవులను వధించరాదన్నారు. ముస్లిం పెద్దలు ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బక్రీద్ సందర్భంగా సోషల్ మీడియాలో ఎవరైనా తప్పుగా ప్రచారాలు చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ లింగప్ప, ఎస్.ఎస్ఎండి షరీఫ్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

జాతర నిర్వహణకు సంతకాల సేకరణ


సంతకాలు సేకరిస్తున్న యువకులు

రాజంపేట టౌన్ : ఉమ్మడి వైఎస్సార్ జిల్లాలో ఎంతో విశిష్టత సంతరించుకున్న బలిజపల్లె గంగమ్మ జాతర నిర్వహణ కోసం తుమ్మల అగ్రహారానికి చెందిన యువకులు ఆ గ్రామంలో ఆదివారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత సంతకాల సేకరణ పేపర్లను ఆ గ్రామంలో స్వయంభుగా వెలసిన గంగమ్మ వద్ద ఉంచి పూజలు చేశారు. అనంతరం చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆ గ్రామ యువకులు మాట్లాడుతూ బలిజపల్లెలో వెలసిన గంగమ్మ తొలుత తుమ్మల అగ్రహారంలోనే వెలిసిందన్నారు. ఈ కారణంగా తమ గ్రామ ప్రజలకు జాతర నిర్వహణలో భాగస్వామ్యం ఉందన్నారు. బలిజపల్లెలో ప్రతి ఏటా జరిగే జాతరలో అమ్మవారు గుడిలో కొలువుదీరగానే తొలుత తమ గ్రామ మహిళలు గండదీయలు చెల్లించాకే భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పిస్తారని తెలిపారు. సంతకాల సేకరణ పూర్తయ్యాక, ఈ పత్రాలను రెవెన్యూ, పోలీసు అధికారులకు అందజేస్తామన్నారు. అధికారులు గత ఏడాదిలాగే స్పందించి తప్పక జాతర నిర్వహణకు చర్యలు తీసుకోవాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించకుంటే జాతర కోసం ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలను చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఏది ఏమైనా బలిజపల్లె గంగమ్మ జాతర నిర్వాహకులు సొంగ్యాల విషయంలో పంతాలకు పోయి జాతర నిర్వహించక పోవడంతో ప్రజలు, భక్తులు జాతర కోసం ఉద్యమాల బాట పట్టే పరిస్థితులు తలెత్తాయి.

సీఎస్‌ఆర్ నిధులతో సేవా కార్యక్రమాలు


మాట్లాడుతున్న యనమల భాస్కర్

పెనగలూరు : సీఎస్‌ఆర్ నిధులతో గ్రామాలలో తాగునీరు, విద్య, వైద్యం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడమే లక్ష్యమని ఏపీ ఆన్‌లైన్ సీఓఈ డాక్టర్ యనమల భాస్కర్ పేర్కొన్నారు. ఆదివారం పెనగలూరులోని క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ టీసీఎస్ సంస్థ ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ఏపీ ఆన్‌లైన్ జాయింట్ వెంచర్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో వచ్చే లాభాలలో రెండు శాతం సీఎస్‌ఆర్ నిధులతో విద్యా, వైద్యం, తాగునీరు తదితర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో తిరుపతి పట్టణంలో రూ. 1000 కోట్లతో క్యాన్సర్ ఆసుపత్రి, తిరుమలలో మ్యూజియం, వెనుకబడిన ప్రాంతాలలో వసతి గృహాలు, పిల్లలకు మెరుగైన బెడ్‌లు, ర్యాక్‌లు, దుప్పట్లు, వాటర్ ప్లాంట్‌లు, పాఠశాలలకు కావాల్సిన బల్లలు తదితర కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. తాను పుట్టిన సొంత గ్రామం పెనగలూరు మండలంలో ఉన్నత పాఠశాలలో వసతుల కల్పనకు రూ. 36లక్షలు కేటాయించినట్టు తెలిపారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తే ఏపీఆన్‌లైన్ ద్వారా రాష్ట్రంలో ఇంకా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం


పూర్వ విద్యార్థులు

రాజంపేట టౌన్ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1996 – 98వ సంవత్సరంలో ఇంటర్మీడియట్‌లో హెచ్‌ఈసీకి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం వారు చదువుకున్న కళాశాలలోనే సమావేశమయ్యారు. దాదాపు ఏడాది పాటు కొంత మంది విద్యార్థులు స్నేహితులను కలుసుకునేందుకు చేసిన కృషి ఫలించడంతో దాదాపు ఇరవై ఐదు సంవత్సరాల తరువాత చిన్ననాటి మిత్రులు ఒకేచోట కలుసుకున్నారు. చాలా ఏళ్ల తరువాత తోటి స్నేహితులందరిని ఒకే చోట చూడటంతో వారి ఆనందానికి ఆకాశమే హద్దయింది. దీంతో వారు ఆనందభరిత క్షణాలను ఆస్వాదించారు. మధ్యాహ్నం అందరూ ఓ కుటుంబ సభ్యుల్లా కలిసి భోజనం చేశారు.

నందలూరులో..


విద్యార్థినులకు ప్రోత్సాహకాలను అందజేస్తున్న దృశ్యం

నందలూరు(రాజంపేట) : చదువు నేర్పిన గురువులకు, చదువుకున్న పాఠశాలకు రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఎంతైనా ఉందని చీఫ్ అకౌంట్స్ అధికారిగా పదవీ విరమణ పొందిన యల్లటూరు శ్రీనివాసరాజు అన్నారు. ఆదివారం నందలూరు జెడ్పీహైస్కూల్‌లో 1979–80 విద్యాసంవత్సరం పూర్వవిద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ గురువులైన ఎంవీకృష్ణయ్య, గానుగపెంట హనుమంతరావు, సాంబయ్య, వెంకటరెడ్డిలకు ఎల్లటూరు శ్రీనివాసరాజు పాదపూజ చేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. నూతన వస్త్రాలను అందజేశారు. టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు ఒకొక్కరికి రూ.5 వేలు చొప్పున అందజేశారు. తన సొంత నిధులతో శ్రీనివాసరాజు రూ.5లక్షలతో వేదిక నిర్మాణానికి సాయం చేశారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.